భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

4, మార్చి 2026, బుధవారం

భారత్ సమాచార్

# ప్రకృతి వింత: రామచిలుక ఆకారంలో బీరకాయ



**భారత్ సమాచార్.నెట్, మహబూబాబాద్:** ఇనుగుర్తి మండలంలో ప్రకృతి సిద్ధమైన అరుదైన వింతలు వెలుగుచూశాయి. మండల కేంద్రానికి చెందిన రైతు యంజాల కుమారస్వామి తోటలో అచ్చం రామచిలుక ఆకారాన్ని పోలిన బీరకాయ కనిపించడంతో స్థానికులు ఆశ్చర్యపోయారు. ముక్కు, తోక భాగాలతో పక్షి రూపంలో ఉన్న ఆ కాయను చూసేందుకు జనం ఆసక్తి చూపారు.

మరోవైపు, చిన్ననాగారం గ్రామంలోని జర్నలిస్టు బొలగాని యాకయ్య గౌడ్ ఇంటి వద్ద ఎప్పుడూ ఒకే రంగులో పూసే మందారం చెట్టుకు, హోలీ పండుగ నాడు రెండు రంగుల పుష్పం వికసించింది. ఈ వింతను చూసి కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు విస్మయం చెందారు. కాగా, మొక్కలలో కలిగే హార్మోన్ల అసమతుల్యత కారణంగానే ఇలాంటి మార్పులు అప్పుడప్పుడు సంభవిస్తాయని మండల వ్యవసాయ అధికారి మహేందర్ వివరించారు.

© 2026 Bharath Samachar